# కొత్త విద్యార్థులకు సూచన

కళాశాలలో, హాస్టల్ వద్ద, బస్సుల్లో, మైదానంలో శారీరకంగా లేదా మానసికంగా వేధింపులకు ురిచేయడం, అభ్యంతరకర భాషను వినియోగించడం, మనస్సు గాయపరిచేలా మాట్లాడడం, అసభ్యకర నులకు దిగడం, ఇష్టపడని పనులు బలవంతంగా చేయించడం వంటివి ర్యాగింగ్ క్రిందకు స్తాయి. మీరు ఎక్కడయినా, ఎప్పుడయినా ర్యాగింగ్‌కు గురయితే భయపడకుండా ఆ విషయం ోలీసులకు తెలియజేయండి. మీరు కంట్రోల్ రూం (ఫోన్ నెం. 100) లేదా క్రైం స్టాపర్ (నెం. .090) లేదా పోలీస్ కమీషనర్ (నెం. 2562709) లేదా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు వ్యక్తిగతంగా ేదా ఫోన్ ద్వారా లేదా ఉత్తరం ద్వారా సమాచారం అందించవచ్చు. సమాచార మిచ్చిన వారి పేరు, ివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

అంతేకాదు, ర్యాగింగ్ నిరోధించడానికి భారతీయ శిక్షాస్మృతి (I.P.C.) లో పలు సెక్షన్లు ున్నాయి. వీటిని సమర్ధవంతంగా వినియోగించుకోండి. మీ ఉజ్వల భవిష్యత్తుకు ప్రతిబంధకంగా ారుతున్న ర్యాగింగ్‌పై సమరం సాగించండి. మీ హక్కులు కాపాడుకోండి.

ెక్షన్ - 323 : ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురి చేస్తే ఏడాది జైలుశిక్ష లేదా వెయ్యి రూపాయల జరిమానా.

ెక్షన్ - 324 : కావాలని ఆయుధాలతో గాయపరిస్తే మూడేళ్ళ జైలు, జరిమానా.

ెక్షన్ - 325 : తీవ్రంగా వేధింపులకు గురిచేసిన పక్షంలో, ఏడేళ్ల జైలుశిక్ష, జరిమానా.

ెక్షన్ - 326 : ప్రమాదకరమైన ఆయుధాలతో తీవ్రంగా గాయపరిస్తే యావజ్జీవ ఖైదు లేదా పదేళ్ళ కారాగారం, జరిమానా.

ెక్షన్ - 506 : అభ్యంతరకర భాషలో దూషించడం, బెదిరించడం చేస్తే 2 నుంచి 7 సంవత్సరాల వరకు జైలుశిక్ష.

ెక్షన్ - 336 : ఒకరి చావుకు లేదా ప్రాణాపాయ స్థితికి కారకులైతే 3 నెలలు జైలు మరియు జరిమానా.

ెక్షన్ - 342 : నిర్ధిష్ట సమయం పాటు ఎవరినైనా గదిలో నిర్బంధించి మానసికంగా వేధిస్తే ఒక సంవత్సరం జైలు మరియు జరిమానా.

ఇట్లు
పోలీస్ కమీషనర్, విశాఖపట్నం సిటీ

PRINCIPAL
GITAM Dental College & Hospital
Rushikonda, Visakha